



www.manavaarthamirror.com

మన వార్త మిర్రర్

శుక్రవారం
21 ఆగస్టు 2026

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## ఆక్స్‌ఫర్డ్ బాటలో సీఎం రేవంత్

నేడు బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నెన్స్‌లో పర్యటన

విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ప్రముఖ వర్సిటీలు, బిజినెస్ స్కూళ్ల ప్రతినిధులతో భేటీలు

కేంబ్రిడ్జ్ బృందంతోనూ సమావేశం

లండన్ బిజినెస్ స్కూల్‌లోనూ సీఎం పర్యటన

23న అమెరికా పర్యటనకు బయలుదేరనున్న రేవంత్

హైదరాబాద్: విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధితో పాటు తెలంగాణకు పెట్టుబడులు, అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యాన్ని ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన యూకే--అమెరికా పర్యటనలో కీలక ఘట్టం నేడు చోటుచేసుకోనుంది. లండన్ చేరుకున్న సీఎం శుక్రవారం ప్రతిష్ఠాత్మక ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలోని బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నెన్స్‌ను సందర్శించనున్నారు. ఈ సందర్భంగా విద్య, పాలన, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో అంతర్జాతీయ అనుభవాలు, తెలంగాణలో వాటిని అమలు చేసే అవకాశాలపై చర్చించే అవకాశం ఉంది. యూకే- అమెరికా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి గురువారం లండన్‌కు చేరుకున్నారు. దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరే సమయంలో ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రొటోకాల్,

# కృష్ణా జలాలపై తెలంగాణ గళం

న్యాయమైన వాటా కోసం భట్టి డిమాండ్.. దక్షిణాది రాష్ట్రాల సమస్యలకు చర్చలతోనే పరిష్కారం

కృష్ణా జలాల వివాదానికి త్వరితగతిన పరిష్కారం చూపాలి

పాలమూరు--రంగారెడ్డి, నక్కలగండి అంశాలపై న్యాయ ప్రక్రియతో ముందుకు

కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులకు కేంద్రం ఆర్థిక సాయం చేయాలి

భద్రాచలం పరిసర 5 గ్రామాలను తెలంగాణలో కలపాలని తుమ్మల వినతి




హైదరాబాద్: రాష్ట్రాల మధ్య ఏళ్ల తరబడి కొనసాగుతున్న సమస్యలకు అంతులేని చర్చలు, ఉత్తర ప్రత్యుత్తరాలతో కాలయాపన చేయకుండా నిర్ణయాలు తీసుకుని అమలు చేయాల్సిన అవసరం ఉందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహాబలిపురంలో జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణకు సంబంధించిన పలు కీలక అంశాలను ఆయన ప్రస్తావించారు. ముఖ్యంగా కృష్ణా జలాల్లో తెలంగాణకు ప్రత్యేక ప్రయోజనాలు కోరడం లేదని, ఇప్పటికే ఉన్న న్యాయపరమైన వ్యవస్థల ప్రకారం రాష్ట్రానికి దక్కాల్సిన న్యాయమైన వాటాను మాత్రమే కోరుతున్నామని చెప్పారు. రాష్ట్ర విభజనతో ముడిపడిన అంశాలను కూడా చట్టబద్ధంగా పరిష్కరించాలని కేంద్రాన్ని కోరారు. కృష్ణా జలాల విషయంలో మరోసారి ట్రిబ్యునల్, కమిటీలు, ఉత్తర ప్రత్యుత్తరాల ప్రక్రియకు వెళ్లకుండా వేగంగా



## సర్కార్ అఫిడవిట్‌పై హైకోర్టు ఆగ్రహం!

ఆర్టికల్ 162ను తప్పుగా ఎలా పేర్కొన్నారు?

రాజ్యాంగ అధికరణాన్ని వక్రీకరించడంపై వివరణకు ఆదేశం

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెల్లింపులపై స్పష్టత ఇవ్వాలి

భూనిర్వాసితులు, ఉద్యోగుల బకాయిలపై ప్రశ్నలు

రాష్ట్ర అప్పులు.. సంక్షేమ పథకాలపై వివరాలు ఇవ్వండి

ప్రభుత్వ చెల్లింపుల్లో ప్రాధాన్యత ఏమిటో చెప్పాలని ఆదేశం

తదుపరి విచారణ సోమవారానికి వాయిదా

హైదరాబాద్: ప్రభుత్వం కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 162ను తప్పుగా పేర్కొనడంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అధికారిక పత్రంలో రాజ్యాంగ నిబంధనను తప్పుగా ఉటంకించడాన్ని సాధారణ పొరపాటుగా పరిగణించలేమని స్పష్టం చేసింది. అసలు ఈ తప్పిదం ఎలా జరిగిందో పూర్తి వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెల్లింపులకు సంబంధించిన పిటిషన్‌పై గురువారం విచారణ సందర్భంగా ధర్మాసనం పలు కీలక ప్రశ్నలు సంధించింది. ఒకవైపు సంక్షేమ పథకాలకు నిధులు కేటాయిస్తూ.. మరోవైపు భూములు కోల్పోయిన రైతులు, ఉద్యోగులు, పెన్షనర్లు, తాత్కాలిక సిబ్బందికి బకాయిలు ఎందుకు చెల్లించడం లేదని కోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వం చెల్లింపులు జరిపే క్రమంలో

## జీవో 97తో విద్యార్థులు, ఉద్యోగుల్లో ఆందోళన

స్కిల్స్ వర్సిటీకి పెరగనున్న అధికారాలపై ఉత్కంఠ

ప్రవేశాలు, ఫీజులు, సిలబస్ తమ పరిధిలోనే ఉండాలంటున్న వర్సిటీ

ఫీజులు పెరిగే ప్రమాదముందని విద్యార్థి సంఘాల ఆందోళన

పదోన్నతులు, ఇంక్రిమెంట్లపై ఉద్యోగుల్లో సందేహాలు

వ్యతిరేకత తీవ్రం కావడంతో ప్రభుత్వ ఉన్నతాధికారుల సమీక్ష



హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల నిర్వహణపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కొత్త వివాదానికి తెరతీసింది. పాలిటెక్నిక్ కాలేజీలను శక్తి విభాగంలోకి తీసుకురావడంతోపాటు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి అనుసంధానం చేస్తూ జారీ చేసిన జీవో నం.97పై విద్యార్థులు, ఉద్యోగ సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఒకవైపు పాలిటెక్నిక్ విద్యపై తమకు మరిన్ని అధికారాలు ఇవ్వాలని స్కిల్స్ వర్సిటీ పాలక మండలి కోరుతుండగా.. మరోవైపు ఫీజులు, ఉద్యోగ భద్రత, విద్యా ప్రమాణాలపై విద్యార్థులు, ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. పరిస్థితి మరింత తీవ్రతరం కాకముందే ప్రభుత్వం ఉన్నతస్థాయిలో సమీక్షకు దిగింది. పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్స్ వర్సిటీ పరిధిలోకి తీసుకొచ్చే ప్రక్రియలో భాగంగా విద్యార్థుల ప్రవేశాలు, ఫీజుల నిర్ణయం, సిలబస్, బోధన ప్రణాళిక, కళాశాలల నిర్వహణ వంటి అంశాలపై పూర్తి అధికారాలు తమకు ఉండాలని వర్సిటీ పాలక మండలి కోరుతోంది. రాష్ట్రంలోని 59 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలతోపాటు 53 ప్రైవేటు కళాశాలలకు అనుబంధ గుర్తింపు ఇవ్వడం కూడా తమ పరిధిలోకి రావాలని ప్రతిపాదిస్తోంది. సర్టిఫికెట్ల జారీ, ఉద్యోగులపై అజమాయిషీ వంటి అంశాలపైనా అధికారాలు కోరుతోంది. నైపుణ్య శిక్షణకు



## రాహుల్‌గాంధీకి హరీశ్ లేఖ..

పొంగులేటిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్

22ఏ పేరుతో రెవెన్యూ శాఖలో దందాలు, వేధింపులు సాగుతున్నాయన్న హరీశ్

ప్రైవేట్ ఆస్తులపై కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని మండిపాటు




## కొండా సుస్మిత, చిన్నారెడ్డి వ్యాఖ్యలపై మహేశ్ గౌడ్ ఆగ్రహం

పార్టీ విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడినందుకు షోకాజ్ నోటీసు జారీ చేసిన మహేశ్ గౌడ్

క్రమశిక్షణా కమిటీ సిఫార్సుల మేరకు చర్యలు ఉంటాయని వెల్లడి

అందరూ పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని సూచన

## 'మార్గదర్శి'కి సుప్రీంలో భారీ ఊరట.. ఉండవల్లి పిటిషన్ కొట్టివేత

మార్గదర్శి కేసులో ఉండవల్లి అరుణ్ కుమార్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

డిపాజిటర్లకు రూ.2,500 కోట్లు చెల్లించామని తెలిపిన మార్గదర్శి

ఇది వ్యక్తిగత వివాదంలా ఉంది, ప్రజా ప్రయోజనం లేదన్న ధర్మాసనం

హైకోర్టు తీర్పును సమర్థించడంతో మార్గదర్శిపై క్రిమినల్ కేసులు ముగింపు



హైదరాబాద్: ఈనాడు గ్రూప్ నకు చెందిన మార్గదర్శి ఫైనాన్షియర్స్ కేసులో ఆ సంస్థకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం గురువారం కొట్టివేసింది. ఈ కేసులో ప్రజా ప్రయోజనం ఏమీ కనిపించడం లేదని, ఇది

(మిగతా 2వ పేజీలో)

## నా కుమార్తె వ్యాఖ్యలు పూర్తిగా వ్యక్తిగతం

క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ వివరణ

రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత అనుచిత వ్యాఖ్యలు

కొండా సురేఖకు నోటీసులు జారీ చేసిన పీసీసీ క్రమశిక్షణ కమిటీ

కమిటీ ఎదుట హాజరై



# కందుకూరు తాసిల్దార్ కార్యాలయం లో జోరుగా రిజిస్ట్రేషన్లు పర్వం....

# వందలాది ఎకరాలు చేతులు మారుతున్న వైనం.!

**-ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతికి 12 వరసల గ్రీన్ ఫీల్డ్ హైవే- హై స్పీడ్ రైల్వే లైన్ స్పష్టత.!**

**-ఇతర రాష్ట్రాల ఇన్వెస్టర్ల చూపు భారత్ ఫ్యూచర్ సిటీ వైపే... మహేశ్వరం నియోజకవర్గంలో ఊపందుకున్న రియల్ ఎస్టేట్ రంగం.!**

**-మహేశ్వరం నియోజకవర్గం పెట్టుబడులకు స్వర్గధామం- ఓపెన్ ప్లాట్స్- గుంట భూమి కోసం తిరుగుతున్న కస్టమర్లు**








మన వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

భారత్ ఫ్యూచర్ సిటీ రియల్ ఎస్టేట్ రంగం బలోపేతం అవుతున్నట్లు మహేశ్వరం నియోజకవర్గంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, తాసిల్దార్ కార్యాలయాలు చూస్తేనే తెలుస్తుంది.! కందుకూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద బారులు తీరిన కార్లు, చేతులు మారుతున్న వందలాది ఎకరాలు, హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి నుంచి బందర్ పోర్టుకు 12 వరసల గ్రీన్ ఫీల్డ్ హైవే, హై స్పీడ్ రైల్వే లైన్ ఫ్యూచర్ సిటీ మీదుగా రైలు మార్గం కుడివైపు ఉండాలని, ఎడమవైపు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు ఉండాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలవడంతో ఈ ప్రాంతం ఒక్కసారిగా రియల్ ఎస్టేట్ రంగం పరుగులు పెడుతుంది, తెలంగాణ రాష్ట్రమే కాకుండా ఇతర రాష్ట్రాల ప్రజలు ఇన్వెస్ట్ చేయడానికి ఫ్యూచర్ సిటీ వైపే వస్తున్నట్లు పలువురు రియాల్టర్ల ద్వారా సమాచారం.!

# ఓపెన్ జిమ్ లు ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు- గణేష్ సాగర్

**-అధిక జనాభా కలిగిన బొమ్మల గుడి జి హెచ్ ఎం సి పార్కుల్లో ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయాలి- వెంకట్ రెడ్డి**

**-స్వచ్ఛమైన గాలిలో బహిరంగ ప్రదేశాల్లో కసరత్తుల వల్ల శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుంది- పిశాటి లక్ష్మారెడ్డి**



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

హైదరాబాద్ లోని వివిధ కాలనీల పార్కుల్లో జిహెచ్ఎంసి ద్వారా ఉచిత ఓపెన్ జిమ్ లతో ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు అని అన్నారు. స్వచ్ఛమైన గాలిలో బహిరంగ ప్రదేశాల్లో కసరత్తులు చేయడం వల్ల శారీరక మానసిక ఉల్లాసం లభిస్తుందని సులువమైన పరికరాలు జిమ్ ల పై అవగాహన లేని వారు కూడా సులభంగా వాడేలా వ్యాయామ పరికరాలు ఉండడం మంచి విషయమని అన్నారు, ఉరుకుల, పరుగుల జీవితంలో హడావిడిగా ఉన్న యువత ఆరోగ్యం పైన సరిగ్గా దృష్టి పెట్టాలంటే వ్యాయామమే సరైన మార్గమని పిశాటి లక్ష్మారెడ్డి తెలిపారు

**అధిక జనాభా ఉన్న బొమ్మల గుడి ప్రాంతంలో ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయాలి- వెంకట్ రెడ్డి**

బొమ్మల గుడి ప్రాంతంలో జనాభాకు తగ్గట్టు జిహెచ్ఎంసి పార్కుల్లో ఓపెన్ జిమ్ లు లేకపోవడం ప్రజలకు ఇబ్బందిగా ఉందని అన్నారు. జిహెచ్ఎంసి వారు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అధిక జనాభా ఉన్న బొమ్మల గుడి ప్రాంతంలో జిహెచ్ఎంసి పార్కుల్లో మరికొన్ని ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయాలని తెలిపారు వెంకట్ రెడ్డి



# మధు యాష్కి వల్ల భ్రష్టు పడుతున్న ఎల్బీనగర్ కాంగ్రెస్

**-40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పదవులు రాకపోయినా పని చేశా**

**-ఇన్నాళ్లు లేనిది ఇప్పుడు తాను కులం పేరిట ఇతరులను దూషించినట్లుగా విష ప్రచారం ఎందుకు?**

**- ఎల్బీనగర్ కాంగ్రెస్ లో కులాల కుంపట్లు రాజేస్తున్న మధు యాష్కి**

**- కామినేని చౌరస్తాలో వైఎస్ విగ్రహాన్ని తొలగించాలని భావించిన మధుయాష్కి... అడ్డుకున్నందుకే నాపై వ్యక్తిగత కక్ష**

**-అందుకే కల్పిత ఆడియోలతో నా కుటుంబం పై విష ప్రచారం**

**-ఎల్బీనగర్ కాంగ్రెస్ బలోపేతానికి మధుయాష్కి చేసింది ఏమీ లేదు... కొత్తవారికి, భజన పరులకి పదవులు ఇవ్వడం తప్ప**


**-పార్టీ నుంచి సస్పెన్షన్ అయిన తర్వాత ఎల్బీనగర్ సీనియర్ కాంగ్రెస్ నేత జక్కిడి మండిపాటు**



ఎల్బీనగర్, మన వార్త మిర్రర్ 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పదవులు వచ్చినా, రాకపోయినా పార్టీ కోసం కరుడుగట్టిన కార్యకర్తగా పనిచేశానని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెన్షన్ కు గురైన అనంతరం గాంధీభవన్లో మీడియాతో మాట్లాడుతూ ...గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీనగర్ నుంచి టికెట్ ఆశించి రాకపోయినా కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మధు యాష్కీ గౌడ్ ఎన్నికల్లో విజయానికి పూర్తిస్థాయిలో కృషి చేసినట్టు తెలిపారు. 40 ఏళ్లుగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి పై లేని విమర్శలు ఎల్బీనగర్లో మధు యాష్కీ వచ్చిన తరువాతే ఎందుకు కులం పేరిట ఇతరులను దూషించారన్న తప్పుడు ప్రచారం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో కామినేని చౌరస్తాలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని తొలగించాలని మధుయాష్కీ ప్రయత్నించగా తాను అధికారులతో మాట్లాడి ఆ విగ్రహాన్ని అక్కడే ఉండే విధంగా చూడడం వల్లే వ్యక్తిగతంగా ఆయన నాపై కక్ష పెంచుకున్నారని తెలిపారు. అదే కక్ష్యతో ఉద్దేశపూర్వకంగా కల్పిత ఆడియోలు ద్వారా నాపై నా కుటుంబంపై దుష్ప్రచారం చేస్తూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎన్నడూ లేనివిధంగా కులాల మధ్య కుంపటి పెట్టి కాంగ్రెస్ పార్టీని నాశనం చేస్తున్నారని జక్కిడి ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు. మధు యాష్కి టీఆర్పి తో పాటు ఇతర పార్టీలతో కలిసి పనిచేస్తూ ఎల్బీనగర్లో కాంగ్రెస్ పార్టీని నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అందులో భాగంగానే నాపై అనేక కల్పిత ఆడియోలతో ఒక సీరియల్ గా విడుదల చేయించి, ఈ విషయంలో నాపై చర్యలు తీసుకోవాలని పార్టీ పెద్దలను ఒత్తిడి చేయించి త్రిసభ్య కమిటీ వేయించారన్నారు. .త్రిసభ్య కమిటీ సభ్యులకు నేను అన్ని విషయాలను వివరించడం కూడా జరిగిందని, అందుకు కమిటీ సభ్యులు కూడా విషయం ఇక్కడితో వివాదం సమసిపోయిందని ప్రకటించడం కూడా జరిగిందన్నారు.ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎక్కడా లేనివిధంగా మధు యాష్కీ వెంట తిరిగే నాయకులు మసాజ్ సెంటర్లు ఏర్పాటు చేసి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం, ప్రైవేటు ఆస్పత్రుల నుండి, వివిధ ప్రభుత్వ కార్యాలయాల నుండి మామూళ్లు వసూళ్లు చేస్తూ కాంగ్రెస్ పార్టీని భ్రష్టుపట్టిస్తున్నారని జక్కిడి ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు .కాంగ్రెస్ లో పార్టీలో సభ్యత్వం లేని వాళ్లకు, తనకు భజన చేసే వాళ్ళకు పదవులు ఇవ్వడం తప్ప ఆయన ఎల్బీనగర్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేసిందేమీ లేదన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో దాదాపు 1200 కాలనీలు ఉంటే 12 కాలనీల పేరు చెప్పలేని మధు యాష్కీ కమీషన్ల కోసమే నేడు ఎల్బీనగర్ కు వచ్చి పోతున్నారని ఆరోపించారు. ఇదే మధు యాష్కీ గతంలో రెండుసార్లు నిజామాబాద్ ఎంపీగా పనిచేసి అక్కడ పార్టీని సర్వనాశనం చేయడం కాకుండా, తర్వాతి కాలంలో ఎంపీ టికెట్ ఇతరులకు తాకట్టు పెట్టి నిజామాబాద్ లో పార్టీని కోలుకోలేని విధంగా చేశాడన్నారు. ఇప్పుడు అదే ధోరణిలో ఎల్బీనగర్ కాంగ్రెస్ ను కూడా సర్వనాశనం చేస్తూ రాక్షసఆనందం పొందుతున్నారు.40 ఏండ్లుగా పార్టీలో ఉన్న నాపై సస్పెన్షన్ వేటు వేయడం బాధ కలిగించిందని, కాంగ్రెస్ పార్టీ పెద్దలు కూడా ఒకే వైపు ఆడియోలు విని నిర్ణయం తీసుకోవడం సరైన చర్య కాదని దీనిపై పునరాలోచించి సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరుతున్నానని అన్నారు. అలాగే పార్టీ నష్టానికి కంకణంకట్టుకున్నమధుయాష్కీ నుండి ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యకర్తలను కాపాడుకోవాలని పార్టీ పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు.

# మాదాపూర్ బీజేపీ అధ్యక్షుడి గా కే.ఆనంద్ కుమార్ నియామకం....

**-పెద్దలకు కృతజ్ఞతలు, నమ్మకాన్ని నిలబెడతానని హామీ**



మాదాపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి : మాదాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా కొండాకలా ఆనంద్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ...నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి పెద్దలకు ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కార్యకర్తలందరినీ కలుపుకొని ముందుకు వెళ్తాను. మాదాపూర్లో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడతాను" అని తెలిపారు.పార్టీ ఇచ్చిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, యువతను, కార్యకర్తలను ముందుకు తీసుకెళ్తూ బీజేపీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేరుస్తానని ఆనంద్ కుమార్ పేర్కొన్నారు.

# గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 20( వార్త మిర్రర్ ): నారాయణపురం మండలంలోని అల్లందేవిచెరువు గ్రామంలో సంఘం సమావేశం అల్లందేవిచెరువు గ్రామంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అల్లందేవిచెర్వు గ్రామ సంఘం అధ్యక్షుడు జనిగల నరసింహా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు, సంఘం భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు జనిగల యాదయ్య, మండల అధ్యక్షులు బాత్క శేఖర్ యాదవ్, గ్రామ అధ్యక్షుడు జనిగల నరసింహా మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ఇప్పటివరకు సంఘం అనేక కార్యక్రమాలు చేపట్టి పెంపకందారుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిందన్నారు. ఇకపై కూడా సంఘాన్ని మరింత బలోపేతం చేసి, పెంపకందారుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.గొర్రెలు, మేకల పెంపకందారుల వయస్సు 50 సంవత్సరాలు దాటిన వారికి ప్రభుత్వం పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గొర్రెలు, మేకల పెంపకందారుల కోసం ప్రభుత్వం మంజూరు చేస్తున్న షెడ్లను పెట్టుబడిదారులు, భూస్వాములకు కాకుండా అర్హత కలిగిన అసలైన గొర్రెలు, మేకల పెంపకందారులకు అందించాలని కోరారు. అధికారులు వెంటనే స్పందించి అర్హులైన పెంపకందారులను గుర్తించి షెడ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే గ్రామపంచాయతీ పరిధిలోని చెరువులు, కుంటలు, బంజరు భూములను కొంతమంది అక్రమంగా కబ్జా చేస్తున్నారని, వాటిని అధికారులు గుర్తించి కబ్జాల నుంచి విముక్తి కల్పించాలని కోరారు. ఆ భూముల్లో కొంత భాగాన్ని గొర్రెలు, మేకలు మేపుకునేందుకు పెంపకందారులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.త్వరలో నిర్వహించనున్న గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభలకు పెద్ద సంఖ్యలో పెంపకం దారులు హాజరై తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో సంఘం సభ్యులు జంగయ్య, మల్లమ్మ, యాదమ్మ, శేఖర్, అంజయ్య,తేజ, చందు, రాజు, విష్ణు, నర్సింహా, సుధీర్, లింగాస్వామి, మారయ్య పాల్గొన్నారు.

# విద్యార్థుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి



కల్వకుర్తి, ఆగస్టు 20, వార్త మిర్రర్ ప్రతినిధి:

మాదిగ విద్యార్థుల హక్కుల సాధన, సామాజిక న్యాయం, సమానత్వం కోసం విద్యార్థులు ఐక్యంగా ముందుకు రావాలని ఎంఎస్ఎఫ్ నాయకుడు సందే కార్తీక్ మాదిగ పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్ల ఏబీసీడీ వర్గీకరణ నేపథ్యంలో దాని ఫలాలను అందుకోవడంలో మాదిగ విద్యార్థులు ముందువరుసలో ఉండాలని కోరారు.అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభను విజయవంతం చేయడానికి కళాశాల, గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, యూనివర్సిటీ స్థాయిలో ఎంఎస్ఎఫ్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో ఎంఎస్ఎఫ్ కమిటీని ఏర్పాటు చేశారు. విద్యార్థుల సమస్యలు, హక్కులు, సామాజిక న్యాయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. కార్యక్రమానికి ఎంఎస్ఎఫ్ జిల్లా కో-ఇంచార్జి బుక్కాపురం మహేష్ అధ్యక్షత వహించగా, జిల్లా నాయకులు దేవరాజు మాదిగ, పరుశురాము మాదిగ, వీరపాగ శివకుమార్ మాదిగ, శ్రీకృష్ణ మాదిగ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 20 ( వార్త మిర్రర్ ):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో భారత రత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాచకొండ జంగయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గ్రామంలో పాఠశాల విద్యార్థులకు అంగన్వాడి కేంద్ర విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్సిల్లు పలకలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి ఆధునిక పరిజ్ఞానాన్ని కంప్యూటర్ ఐటీ రంగాన్ని పరిచయం చేసిన మహానేత అని 18 సంవత్సరాల వయసుకి ఓటు కల్పించిన గొప్ప నేత అని కొనియడారు. భవిష్యత్తులో విద్యావ్యవస్థలు బలపేతం చేయడానికి ఆరోజుల్లోనే ముందు చూపుతో ఆలోచించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రాచకొండ జంగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంగన్వాడీ టీచర్ నీళ్ల వసంత, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ శ్రీను, బాలగోని మల్లేష్, గ్రామపంచాయతీ రెండవ వార్డ్ మెంబర్ బాలగోని మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల చంద్రయ్య, ఐఎన్టీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ లింగస్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంగరేక్క యాదగిరి, మార్ల గణేష్, కోడూరి సంపత్, రాచకొండ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ లో పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణ భూమి పూజ



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 20

జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణ భూమి పూజ ఘనంగా నిర్వహించడం జరిగింది.భూమి పూజ కార్యక్రమంలో మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ సభ్యులు ముఖ్య అతిధులు జీవన్ రెడ్డి కి వసంత కి శాలువతో సన్మానించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చేర్మెన్ కటకం రవి, కౌన్సిలర్ బత్తిని మహేశ్వరి నాగరాజు, రాణి సాయికుమార్, బర్కం మల్లేష్, గోపి రాజిరెడ్డి, బత్తిని భూమన్న, కొయ్యేడి మైపాల్, సర్పంచులు నల్లాల స్వామి, గుమ్మడి సంతోష్ , ఉప సర్పంచ్ సుధీర్, శ్రీధర్ రెడ్డి, హరీష్ రావు, మండ రవి, మ్యాకల రమేష్, కడకుంట నరేష్, గడ్డం గంగారెడ్డి, సోహెల్ ,మహేందర్, రాజీవ్,సాగర్,మంజూరు ఖాన్,రాజేందర్ గౌడ్,అది రెడ్డి,లక్ష్మణ్, రాంప్రసాద్, మహేందర్, ఏనుగంటి రవి,కడతల లక్ష్మీనారాయణ, సుధాకర్, గంగారెడ్డి బొమ్మకంటి నవీన్ గంగాధర్ మరియు ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం..

**-జగిత్యాల జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన విజయవంతం చేయండి..**

**-రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..**



వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి 20

కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజల ప్రభుత్వం అని వారికి అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా నూకపల్లిలోని డబుల్ బెడ్రూం ఇళ్లను మంత్రి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, రాష్ట్ర వెలమ సంక్షేమ సంఘం కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నరసింగారావు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఆడ్లూరి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా నూక పల్లిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు మౌలిక సదుపాయాలు లేక పేదలు పడుతున్న ఇబ్బందులను గమనించి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదన పంపించారని మంత్రి తెలిపారు. ఎమ్మెల్యే సిఫారసు మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 62 కోట్లు కేటాయించిందని మంత్రి వివరించారు. నూక పల్లి డబుల్ బెడ్ రూమ్ పిల్లలు పేద మధ్యతరగతి వారు ఉండటంతో వారికి సౌకర్యాలు కల్పించడానికి నిధులు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ వెనకడుగు వేయడం లేదని మంత్రి తెలిపారు.

# దళవాయి రమాదేవికి ఎమ్మెల్సీ పదవి.. టీడీపీ నేత విజయ్‌కుమార్ కృతజ్ఞతలు




సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 20: అనంతపురానికి చెందిన సాధారణ కార్యకర్త దళవాయి రమాదేవికి ఎమ్మెల్సీ పదవి కేటాయించినందుకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్‌కు సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గండికోట విజయ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. గవర్నర్ కోటాలో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకదాన్ని బీసీ సామాజికవర్గానికి చెందిన దళవాయి రమాదేవికి, మరో స్థానాన్ని ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వర్ల రామయ్యకు కేటాయించడం సామాజిక న్యాయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత ఎన్నికల సందర్భంగా నారా లోకేశ్ చేపట్టిన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు రమాదేవికి ఎమ్మెల్సీ పదవి దక్కడం పట్ల వడ్డెర సామాజికవర్గం తరఫున హర్షం వ్యక్తం చేశారు. వెనుకబడిన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం కల్పిస్తూ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తున్న పార్టీ టీడీపీ మాత్రమేనని విజయ్‌కుమార్ అన్నారు. పార్టీపై విశ్వాసంతో కొనసాగుతూ, టీడీపీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

# రాయికల్ లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 20జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నేడు అనగా 21-08-2026 శుక్రవారం రోజున ఉదయం రాయికల్ సబ్ - స్టేషన్ పక్కన ఉన్న పోలీస్ స్టేషన్ లో 11కేవీ/ఎల్ టి కొత్త లైన్ వర్క్ పనులు జరగనున్నాయి. ఈ కారణంగా రాయికల్ పట్టణంలోని రాయికల్ టౌన్ 1 ఫీడర్ నందు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. విద్యుత్ అంతరాయం కలిగే స్థలాలు జగిత్యాల రోడ్ నుండి బస్టాండ్ వరకు శివాజీ స్టాచ్యూన్ నుండి తహసీల్దార్ ఆఫీస్, భీమన్న గుడి మైతాపూర్ రోడ్, బస్టాండ్ నుండి వడ్డెర కాలనీ, షాది ఖానా, సివిల్ హాస్పిటల్ వెనకాల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని రాయికల్ ఏ ఈ నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ....సాంకేతిక విద్యను నిర్వీర్యం చేసే నిర్ణయాలు వెనక్కి తీసుకోవాలి

## ....పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖలో విలీనం చేయొద్దు

## జీవో నం.97ను రద్దు చేయాలి: విద్యార్థి జన సమితి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్ట్ 20... పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖలో విలీనం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనను తక్షణమే విరమించుకోవాలని విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాసంపల్లి అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో నం.97ను రద్దు చేయాలని కోరారు.

పాలిటెక్నిక్ విద్య పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యం, మానవ వనరులను అందించే ప్రత్యేక వ్యవస్థ అని అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. కళాశాలలను శక్తి శాఖలో విలీనం చేయడం వల్ల సాంకేతిక విద్యా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో పేద, మధ్యతరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో డిప్లొమా విద్య అందుతోందని, తాజా నిర్ణయాలతో నాణ్యమైన సాంకేతిక విద్య వారికి దూరమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాలలను సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగించాలని స్పష్టం చేశారు. గతంలో రాష్ట్ర సాంకేతిక విద్యా మండలిని విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, దీనికి మంత్రివర్గ ఉపసంఘం కూడా ఆమోదం తెలిపిందని అరుణ్‌కుమార్ గుర్తుచేశారు. అనంతరం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసిన ప్రభుత్వం, దానిని సాంకేతిక విద్యాశాఖ పరిధిలోకి తీసుకువస్తామని ప్రకటించినప్పటికీ ఆ దిశగా చర్యలు చేపట్టలేదని విమర్శించారు. కొత్త పాలసీ పేరుతో విద్యార్థులను నైపుణ్యవంతులైన సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దాల్సింది పోయి కార్మికులుగా మార్చే పరిస్థితి ఏర్పడకూడదని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి జన సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని మాసంపల్లి అరుణ్‌కుమార్ హెచ్చరించారు.




# లాలాపేటలో ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

## ....ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఆదం సంతోష్‌కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ : లాలాపేట డివిజన్‌లో భారత మాజీ ప్రధాని, దివంగత రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనురుద్ధ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదం సంతోష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా అనురుద్ధతో కలిసి ఆదం సంతోష్‌కుమార్ రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో సమాచార, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులకు రాజీవ్‌గాంధీ పునాదులు వేశారని అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా అధికార వికేంద్రీకరణకు కృషి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం ద్వారా యువతను ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములను చేశారని గుర్తుచేశారు.

రాజీవ్‌గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆదం సంతోష్‌కుమార్ సూచించారు. లాలాపేట డివిజన్‌లో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, కాంగ్రెస్ పార్టీ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ విధానాలను చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైదేహి డాల్ఫిన్ స్కూల్ ప్రిన్సిపాల్ భారతి, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ దాసరి శ్యాంసుందర్, కంటెస్టెంట్ కార్పొరేటర్ అమర్‌నాథ్, తార్నాక ఎస్సీ డిపార్ట్‌మెంట్ అధ్యక్షుడు నరేష్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిత్య దోపిడీకి గురవుతున్న మాకు దారి చూపండి

## ఓయూ వీసీకి పార్ట్‌టైం అధ్యాపకుల బహిరంగ విజ్ఞప్తి




సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్ట్ 20... తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి న్యాయం చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ పార్ట్‌టైం అధ్యాపకులు వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగారం(మొల్గారం)కు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 22న ఉస్మానియా యూనివర్సిటీ కార్యనిర్వాహక మండలి (ఈసీ) సమావేశం జరగనున్న నేపథ్యంలో నిజాం కాలేజీలోని ఎస్.జె. హాల్‌లో పార్ట్‌టైం అధ్యాపకులు 'దిశా దశ' పేరుతో సమావేశమై తమ సమస్యలను చర్చించారు. డాక్టర్ సూరేపల్లి వెంకటరత్నం అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ విభాగాలకు చెందిన పార్ట్‌టైం అధ్యాపకులు పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అన్ని అర్హతలు కలిగి, యూనివర్సిటీలో వివిధ బోధనా బాధ్యతలను నిర్వహిస్తున్నప్పటికీ 2014లో తీసుకొచ్చిన సర్క్యులర్ కారణంగా కనీసం కాంట్రాక్ట్ అధ్యాపకులుగా కూడా గుర్తింపు పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానం తమ జీవితాలను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పార్ట్‌టైం అధ్యాపకులకు 12 నెలల పాటు నెలకు రూ.50 వేల చొప్పున వేతనం అందిస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు అమలు దిశగా చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. యూజీసీ నిబంధనల ప్రకారం గంటకు రూ.1,500 చెల్లించాల్సి ఉన్నప్పటికీ, గత తొమ్మిదేళ్లుగా తాము కేవలం రూ.700 మాత్రమే పొందుతున్నామని తెలిపారు. ఏళ్ల తరబడి తక్కువ పారితోషికంతో పనిచేస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 22న వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగారం నాయకత్వంలో జరగనున్న ఈసీ సమావేశంలో పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలను చర్చించి, వారికి న్యాయం చేసే విధంగా తగిన నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 'ఈసారైనా.. ఇప్పుడైనా.. న్యాయం జరగాలి. నిత్య దోపిడీకి గురవుతున్న తమకు జీవితాన్ని నిలబెట్టుకునే దారి చూపాలి' అని వీసీపై ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో డాక్టర్ ఆరుట్ల జానకిరెడ్డి, డాక్టర్ ఎం. మనోహర్, డాక్టర్ దుబ్బ రంజిత్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సంపత్, డాక్టర్ శృతి, డాక్టర్ రాయికింది సతీష్, డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ వీరు యాదవ్, డాక్టర్ సరిత తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్ రిక్రూట్‌మెంట్ జీవో పునరుద్ధరణపై సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు

## ఉస్మానియా యూనివర్సిటీలో దివ్యాంగుల ఫోరం ఆధ్వర్యంలో సంబరాలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 20.. దివ్యాంగుల కోసం ప్రత్యేక నియామక ప్రక్రియకు సంబంధించిన స్పెషల్ డ్రైవ్ రిక్రూట్‌మెంట్ జీవోను పునరుద్ధరించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం ఆధ్వర్యంలో అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఫోరం ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. జీవో పునరుద్ధరణకు కృషి చేసిన మంత్రి అట్లూరి లక్ష్మణ్, మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్, ప్రస్తుత దివ్యాంగుల ప్రిన్సిపల్ సెక్రటరీ శృతి ఓజా, చెరుకు నాగభూషణం, పి.వెంకటేశ్వర్లుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. స్పెషల్ డ్రైవ్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పునరుద్ధరణతో ప్రభుత్వ ఉద్యోగాల్లో పెండింగ్‌లో ఉన్న దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి మార్గం సుగమమవుతుందని ఫోరం ప్రతినిధులు పేర్కొన్నారు. దివ్యాంగ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఈ నిర్ణయం కీలకమని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం, విద్య, ఉపాధి, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాలని ఫోరం ప్రతినిధులు కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్.అశోక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్, ఉపాధ్యక్షుడు డాక్టర్ కుర్షిత్ మియా, మహిళా అధ్యక్షురాలు ధనమ్మ, కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, శివ యాదవ్, అరవింద్, దివ్యాంగ విద్యార్థులు, నిరుద్యోగ యువత, ఫోరం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా సేవని ఓర్వలేక పార్టీ పదవుల తొలగింపు

## బండమీద కిరణ్ పుట్టపాక ఉపసర్పంచ్



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 20( వార్త మిర్రర్ ): నారాయణపూర్ మండలంలోని వార్డు మెంబర్ గెలవని వ్యక్తులు మాపై చర్యలు తీసుకోవడం సిగ్గుచేటు గుండె మల్లేష్ యాదవ్ బిజెపి నాయకులుసంస్థాన్ బిజెపిలో కుట్రలు ఇంకెన్నాళ్లు, యువకులకు స్థానం లేదా! :ఎలిజాల శ్రీను గుజ్జ ఉపసర్పంచ్‌పార్టీలో ప్రజాప్రతినిధులు ఉంటే ఓర్వలేని నియంతృత్వం సంస్థాన్ బిజెపి మండల శాఖదికేంద్ర ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుంటే సంస్థాన్ లో బీసీ నాయకుల పదవులు తొలగించడం సుర్వీ రాజు దోనూరు వీరారెడ్డిల నియంతృత్వానికి నిదర్శనం నారాయణపురం మండలంలోని గ్రామాలలో చేస్తున్న ప్రజాసేవని ఓర్వలేక మాపై (బండమీది కిరణ్, ఎలిజాల శ్రీను, గుండె మల్లేష్) లపై బిజెపి మండల అధ్యక్షుడు సుర్విరాజు మాపై కుట్రపూరితంగా కక్షపూరితంగా నియంతృత్వంతో మాపై క్రమశిక్షణ పేరుతో మాతో మాట్లాడకుండా నోటీసులు ఇవ్వకుండా ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా నీచమైన నిర్ణయం తీసుకున్న సుర్విరాజు నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము, పార్టీ నాయకుడికి ఉండాల్సింది సేవాగుణం అలాంటి వ్యక్తిత్వం తోనే గ్రామాలలో ప్రజాసేవ చేస్తున్న మమ్మల్ని క్రమశిక్షణ పేరుతో చర్యలు తీసుకొని మా పదవులను తొలగించడం సుర్వి రాజు దోనూరు వీరారెడ్డి నియంతృత్వ నిర్ణయాలు తీసుకోవడం సిగ్గుచేటు,గ్రామాలలో వైద్యపరమైన, విద్యాపరంగా, ఉపాధి రంగంలో సేవలు అందించడం మేము చేసిన తప్పదశాబ్దాలుగా నిజాయితీగా పార్టీ కోసం పని చేస్తున్న మాపై క్రమశిక్షణ పేరుతో మాపై అణచివేత ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నాము, గత పార్లమెంట్ ఎన్నికలలో ఇదే అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీకి అమ్ముడుపోయి బిసి బిడ్డను ఓడగొట్టిన సుర్విరాజుని మళ్లీ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడిగా నియమించి పార్టీని బస్టు పట్టించిన ధోనూరు వీరారెడ్డిని సుర్విరాజుని తక్షణమే బిజెపి పార్టీ పదవుల నుండి సస్పెండ్ చేసి బిజెపి పార్టీని కాపాడాలని జిల్లా అధిష్టానాన్ని కోరుతున్నాము. దశాబ్దాలుగా పార్టీకి సేవలు అందిస్తున్న సూరపల్లి శివాజీని పార్టీ కార్యక్రమాలకు దూరం చేయడం వీరి నియంతృత్వానికి నిదర్శనం, ఇలా ఎందరో సీనియర్ నాయకులని అణచివేతకు గురి చేసి వీళ్లకు నచ్చిన నాయకులని, వీళ్లు చెప్పినట్టు వినే వాళ్ళని తయారు చేసుకోవడంతో నారాయణపురంలో అధ్వాన పరిస్థితికి దిగజారింది, పార్టీ సిద్ధాంతానికి విరుద్ధంగా వీళ్ళ నియంతృత్వంలో కనుమరుగైన నాయకులు కార్యకర్తలు ఎంతోమంది,వార్డు మెంబర్ గెలవని దోనూరు వీరారెడ్డి ఎంపీటీసీ ఎన్నికలలో నాలుగు పార్టీలతో పొత్తు పెట్టుకుని నాలుగు స్థానంలో ఉన్న వ్యక్తి ఈరోజు పై పార్టీ క్రమశిక్షణ చర్యలు అంటూ పేపర్ ప్రకటన ఇవ్వడం దిగజారుడుతనానికి నిదర్శనం. జిల్లా నాయకత్వం పరిశీలించి సుర్వీ రాజుని దోనూరు వీరారెడ్డిని వెంటనే పదవి బాధ్యతల నుండి తొలగించాలని కోరుతున్నాము.

# మూటపెల్లి లో శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి శ్రీరామ కలశ హృదయ యాత్ర...



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 20జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో మూటపెల్లిలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర ఘనంగా జరిగింది. అర్చకులు రమణాచార్యులు, వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్, మర్యాద సత్యనారాయణ లు శ్రీరామ కలశం, చిన్నజీయర్ స్వామివారి చిత్రపటాన్ని సర్పంచ్ సంగెం కీర్తనరమేష్ కు, ఉపసర్పంచ్ బోడ రాజ్ కుమార్ లకు అందజేయడంతో "జై శ్రీరామ్" నినాదాలతో భక్తిశ్రద్ధలతో పాదయాత్ర కమ్యూనిటీ హాల్ నుండి శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయం వరకు నిర్వహించారు. కలశంలో శ్రీరామ అనుకుంటూ అక్షింతలు సమర్పించి తలపై ఎత్తుకుని అనుగ్రహం పొందారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ శ్రీరామ నామస్మరణతోనే దేశానికి, ధర్మానికి రక్షణ లభిస్తుందని, సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని, లోకకల్యాణం, దేశానికి--ధర్మానికి రక్షణ, ధర్మపాలకుల పరిరక్షణ, ధర్మస్థాపన జరగాలని శ్రీరాముడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్, సురేష్ దంపతులు, అజయ్, మోహన్ రెడ్డి, నారాయణ, భూమయ్య భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన- ఉప్పల లింగస్వామి

**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి**



**మునుగోడు శాసనసభ్యులు, సుశీలమ్మ పౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి- లక్ష్మీ దంపతులకు హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వివాహ వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలిపిన సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరంటోతు శ్రీను నాయక్, చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,అనంత చంద్రశేఖర్ గౌడ్, మల్లారెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్రి లింగస్వామి, ఆరో తేజ్, నర్రి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు**

## అప్పుడు 59.. ఇప్పుడు గుండు సున్నా..

## హీరో అనుకుంటే జీరో అయ్యాడేంట్రా.. ఈ తోపు బౌలర్ ఎవరంటే.?



పెర్త్ టెస్ట్ దద్దరిల్లిపోయింది. తొలి రోజు బౌలర్లు ఊచకోత కోశారు. అటు స్టార్క్.. ఇటు బెన్ స్టోక్స్.. విరుచుకుపడ్డారు. ఒకరు ఏడు వికెట్లు తీయగా.. ఇంకొకరు ఐదు వికెట్లు పడగొట్టాడు. మరి ఆ వివరాలు ఏంటో ఇప్పుడు ఈ స్టోరీలో తెలుసుకుందామా మరి. జట్టుకు ప్రధాన బౌలర్‌గా రాణించాలంటే.. అందరి పని కాదు. ఎంత తోపు బౌలర్ అయినప్పటికీ.. ఎప్పుడోకప్పుడు ఫెయిల్ అవ్వాల్సిందే. సరిగ్గా ఇక్కడొక బౌలర్ కూడా అంతే.! ప్రధాన బౌలర్లలో ఒకరు గాయం కారణంగా వైదొలిగిన ప్లేస్‌లో వచ్చి.. అద్భుతంగా రాణించాడు. ఇప్పుడు మెయిన్ బౌలర్‌గా మారి.. అట్టర్ ఫ్లాప్ అయ్యాడు. మరి అతడెవరో కాదు.. స్కాట్ బొలాండ్. పెర్త్ వేదికగా ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా మధ్య యాషెస్ సిరీస్ మొదలైంది. ఈ సిరీస్ మొదటి మ్యాచ్‌లో ఆసీస్ పేస్ ద్వయం ప్యాట్ కమిన్స్, జోష్ హెజిల్‌వుడ్ దూరమయ్యారు. ఇక హెజిల్‌వుడ్ స్థానంలో జట్టులోకి వచ్చిన బొలాండ్.. ప్రధాన బౌలర్‌గా తన కోటా మొదలుపెట్టాడు. అయితే ఎప్పటిలానే ఈసారి కూడా అదరగొడతాడని అందరూ అనుకుంటే.. బొక్కబోర్లాపడ్డాడు. 10 ఓవర్లు వేస్తే.. వికెట్ తీయకుండా 62 పరుగులు ఇచ్చాడు. మిగిలిన బౌలర్లు.. మరీ ముఖ్యంగా స్టార్క్.. తన కెరీర్ బెస్ట్ నమోదు చేశాడు. 58 పరుగులిచ్చి 7 వికెట్లు పడగొట్టాడు. ఇదిలా ఉంటే.. యాషెస్ టెస్ట్ మొదటి రోజు ఇంగ్లాండ్ 172 పరుగులకు ఆలౌట్ కాగా.. ఆస్ట్రేలియా 9 వికెట్లు నష్టపోయి 123 పరుగులు చేసింది. అటు ఆస్ట్రేలియా బౌలర్లలో స్టార్క్ ఏడు వికెట్లు పడగొట్టగా.. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టాక్స్ ఐదు వికెట్లు తీశాడు. ఇదిలా ఉంటే.. కమిన్స్, హెజిల్‌వుడ్, స్టార్క్‌లో ఒకరు లేని సమయంలో జట్టులోకి వచ్చే బొలాండ్.. వచ్చిన ప్రతీసారి వికెట్లు పడగొట్టాడు. అలా 24 ఇన్నింగ్స్‌లలో 15.52 యావరేజ్‌తో 59 వికెట్లు పడగొట్టాడు. ఇక కొత్త బంతితో అయితే 4 ఇన్నింగ్స్‌లలో 46 యావరేజ్‌తో 3 వికెట్లు తీశాడు.

## ఇది క్రికెట్ మ్యాచ్ కాదు మామ

## వికెట్ల పండుగ..బౌలర్ల దెబ్బకు బ్యాట్స్‌మెన్ బెంబేలు



సుదీర్ఘకాలంగా క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించే యాషెస్ సిరీస్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ పెర్త్ లో ప్రారంభమైంది. మొదటి రోజు ఆటలోనే ఈ మ్యాచ్ అభిమానులను థ్రిల్‌కు గురిచేసింది. ఒకే రోజు ఏకంగా 19 వికెట్లు నేలకూలాయి. ఈ రోజు ఆట మొత్తం ఫాస్ట్ బౌలర్ల ఆధిపత్యం నడిచింది. 1: సుదీర్ఘకాలంగా క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించే యాషెస్ సిరీస్‌లో తొలి టెస్ట్ మ్యాచ్ పెర్త్ లో ప్రారంభమైంది. మొదటి రోజు ఆటలోనే ఈ మ్యాచ్ అభిమానులను థ్రిల్‌కు గురిచేసింది. ఒకే రోజు ఏకంగా 19 వికెట్లు నేలకూలాయి. ఈ రోజు ఆట మొత్తం ఫాస్ట్ బౌలర్ల ఆధిపత్యం నడిచింది. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ ఇంగ్లండ్‌ను కూల్చగా ఆ తర్వాత ఇంగ్లండ్‌కు చెందిన బెన్ స్టోక్స్ ఆస్ట్రేలియాను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 9 వికెట్లు కోల్పోయి 123 పరుగులు చేసింది. ఇంగ్లండ్ స్కోరు కంటే ఇంకా 49 పరుగులు వెనుకబడి ఉంది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ ఆ నిర్ణయం బెడిసికొట్టింది. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ మొదటి రోజు, మొదటి ఓవర్ చివరి బంతికే జాక్ క్రాలీని డకౌట్ చేసి ఇంగ్లండ్‌ను దెబ్బ తీశాడు. ఇంగ్లండ్ 39 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత ఓలీ పోప్ (46 పరుగులు), హ్యారీ బ్రూక్ (52 పరుగులు) మధ్య 55 పరుగుల భాగస్వామ్యం కొంత ఊరటనిచ్చింది. 5 వికెట్లకు 160 పరుగులు చేసి పటిష్ట స్థితిలో ఉన్న ఇంగ్లండ్, హ్యారీ బ్రూక్ 51 పరుగుల వద్ద ఔట్ అయిన తర్వాత ఒక్కసారిగా కుప్పకూలింది. తరువాత 12 పరుగుల్లోనే మిగిలిన ఐదు వికెట్లు కోల్పోయి, ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 172 పరుగులకే ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా తరఫున మిచెల్ స్టార్క్ ఒక్కడే 7 వికెట్లు తీసి ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు.

## టీమిండియా బౌలర్లకు చుక్కలు చూపించిన

## బంగ్లాదేశ్.. 18 బంతుల్లో 48 రన్స్ చేసిన మెహరూబ్



రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ %ూా% జట్టు టీమిండియా %ూా% ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత ఓవర్లలో దూకుడుగా ఆడి భారత్‌కు 195 పరుగుల టార్గెట్‌ను నిర్దేశించింది. చివరి వరకు నిలకడగా ఆడిన హబీబుర్ రెహమాన్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో రాణించగా, ఆఖర్లో వచ్చిన బ్యాట్స్‌మెన్ ఎస్ఎం మెహరూబ్ భారత బౌలర్లకు చుక్కలు చూపించాడు. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ %ూా% జట్టు టీమిండియా %ూా% ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత ఓవర్లలో దూకుడుగా ఆడి భారత్‌కు 195 పరుగుల టార్గెట్‌ను నిర్దేశించింది. చివరి వరకు నిలకడగా ఆడిన హబీబుర్ రెహమాన్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో రాణించగా, ఆఖర్లో వచ్చిన బ్యాట్స్‌మెన్ ఎస్ఎం మెహరూబ్ భారత బౌలర్లకు చుక్కలు చూపించాడు. ముఖ్యంగా మ్యాచ్ చివరిలో బంగ్లాదేశ్ బ్యాటింగ్ చేసిన తీరుతో భారత శిబిరంలో ఆందోళన మొదలైంది.దోహా వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఇండియా కెప్టెన్ జితేష్ శర్మ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే, బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 194 పరుగుల భారీ స్కోరు సాధించింది. దీనితో ఫైనల్లో అడుగుపెట్టాలంటే టీమిండియా ముందు 195 పరుగుల భారీ లక్ష్యం ఉంది.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ జట్టుకు ఓపెనర్లు హబీబుర్ రెహమాన్ సోహన్, జిషాన్ ఆలం మంచి ఆరంభాన్ని ఇచ్చారు.

# మామూలు మ్యాచ్ కాదు.. ట్విస్ట్?ల మీద ట్విస్టులు..

# ఆఖరికి వైడ్ బాల్?తో గెలిచి ఫైనల్?కు వెళ్లిన బంగ్లాదేశ్




రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ూా% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ూా% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. అయితే, సూపర్ ఓవర్ లో మాత్రం భారత్‌కు దారుణ అనుభవం ఎదురైంది. ఆఖరికి ఒకే ఒక్క వైడ్ బాల్ కారణంగా బంగ్లాదేశ్ అద్భుత విజయం సాధించి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. ఈ ఓటమితో టోర్నమెంట్‌లో భారత్ ప్రయాణం ముగిసింది.195 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన భారత్ %ూా% జట్టుకు ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య మంచి ఆరంభాన్ని ఇచ్చారు. వైభవ్ సూర్యవంశీ (15 బంతుల్లో 38 రన్స్), ప్రియాన్ష్ ఆర్య (23 బంతుల్లో 44 రన్స్) మెరుపు ఇన్నింగ్స్‌లతో దూసుకుపోయారు. ఆ తర్వాత కెప్టెన్ జితేష్ శర్మ కూడా 23 బంతుల్లో 33 పరుగులు చేసి పోరాడాడు.చివరి 6 బంతుల్లో భారత్‌కు గెలవడానికి 16 పరుగులు అవసరం కాగా, అశుతోష్ మూడవ బంతికి సిక్సర్, నాలుగో బంతికి ఫోర్ కొట్టి ఉత్కంఠను పెంచాడు. ఆఖరి బంతికి హర్ష్ దూబే 3 పరుగులు తీయడంలో విజయం సాధించడంతో స్కోరు 194 పరుగుల వద్ద నిలిచి మ్యాచ్ టై అయింది.మ్యాచ్ టై అవ్వడంతో విజేతను నిర్ణయించడానికి సూపర్ ఓవర్ అనివార్యమైంది. అయితే ఈ చిన్న పోరాటంలో భారత జట్టు దారుణంగా విఫలమైంది. సూపర్ ఓవర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ జట్టు తరఫున కెప్టెన్ జితేష్ శర్మ, ఆశుతోష్ శర్మ కనీసం ఒక్క పరుగు కూడా చేయకుండానే తొలి రెండు బంతులకే ఔట్ అయ్యారు. దీంతో భారత ఇన్నింగ్స్ సున్నా పరుగులకే ముగిసింది. కేవలం ఒకే ఒక్క పరుగు లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ కూడా సూపర్ ఓవర్ లో తొలి బంతికే యాసిర్ అలీ వికెట్ కోల్పోయింది. అయితే, అదృష్టం బంగ్లాదేశ్ వైపు ఉండటంతో భారత బౌలర్ వేసిన రెండో బంతి వైడ్ అంపైర్ ప్రకటించారు. దీంతో వైడ్ ద్వారా వచ్చిన ఆ ఒక్క పరుగుతో బంగ్లాదేశ్ %ూా% జట్టు ఉత్కంఠభరితమైన ఈ సెమీ-ఫైనల్‌లో విజయం సాధించి నేరుగా ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకుంది. గుర్జప్నీత్ సింగ్ 2 వికెట్లు తీసినా వైభవ్ సూర్యవంశీ (38), ప్రియాన్ష్ ఆర్య (44), జితేష్ (33) బాగా ఆడినా చివరికి సూపర్ ఓవర్‌లో వైడ్ బాల్ రూపంలో వచ్చిన అదృష్టం బంగ్లాదేశ్‌ను గెలిపించింది. మామూలు మ్యాచ్ కాదు.. ట్విస్ట్?ల మీద ట్విస్టులు.. ఆఖరికి వైడ్ బాల్?తో గెలిచి ఫైనల్?కు వెళ్లిన బంగ్లాదేశ్ రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ూా% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా %ూా% కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. అయితే, సూపర్ ఓవర్ లో మాత్రం భారత్‌కు దారుణ అనుభవం ఎదురైంది. ఆఖరికి ఒకే ఒక్క వైడ్ బాల్ కారణంగా బంగ్లాదేశ్ అద్భుత విజయం సాధించి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. ఈ ఓటమితో టోర్నమెంట్‌లో భారత్ ప్రయాణం ముగిసింది.195 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన భారత్ %ూా% జట్టుకు ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య మంచి ఆరంభాన్ని ఇచ్చారు. వైభవ్ సూర్యవంశీ (15 బంతుల్లో 38 రన్స్), ప్రియాన్ష్ ఆర్య (23 బంతుల్లో 44 రన్స్) మెరుపు ఇన్నింగ్స్‌లతో దూసుకుపోయారు. ఆ తర్వాత కెప్టెన్ జితేష్ శర్మ కూడా 23 బంతుల్లో 33 పరుగులు చేసి పోరాడాడు.చివరి 6 బంతుల్లో భారత్‌కు గెలవడానికి 16 పరుగులు అవసరం కాగా, అశుతోష్ మూడవ బంతికి సిక్సర్, నాలుగో బంతికి ఫోర్ కొట్టి ఉత్కంఠను పెంచాడు. ఆఖరి బంతికి హర్ష్ దూబే 3 పరుగులు తీయడంలో విజయం సాధించడంతో స్కోరు 194 పరుగుల వద్ద నిలిచి మ్యాచ్ టై అయింది.మ్యాచ్ టై అవ్వడంతో విజేతను నిర్ణయించడానికి సూపర్ ఓవర్ అనివార్యమైంది. అయితే ఈ చిన్న పోరాటంలో భారత జట్టు దారుణంగా విఫలమైంది. సూపర్ ఓవర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ జట్టు తరఫున కెప్టెన్ జితేష్ శర్మ, ఆశుతోష్ శర్మ కనీసం ఒక్క పరుగు కూడా చేయకుండానే తొలి రెండు బంతులకే ఔట్ అయ్యారు. దీంతో భారత ఇన్నింగ్స్ సున్నా పరుగులకే ముగిసింది. కేవలం ఒకే ఒక్క పరుగు లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ కూడా సూపర్ ఓవర్ లో తొలి బంతికే యాసిర్ అలీ వికెట్ కోల్పోయింది. అయితే, అదృష్టం బంగ్లాదేశ్ వైపు ఉండటంతో భారత బౌలర్ వేసిన రెండో బంతి వైడ్ అంపైర్ ప్రకటించారు. దీంతో వైడ్ ద్వారా వచ్చిన ఆ ఒక్క పరుగుతో బంగ్లాదేశ్ %ూా% జట్టు ఉత్కంఠభరితమైన ఈ సెమీ-ఫైనల్‌లో విజయం సాధించి నేరుగా ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకుంది. గుర్జప్నీత్ సింగ్ 2 వికెట్లు తీసినా వైభవ్ సూర్యవంశీ (38), ప్రియాన్ష్ ఆర్య (44), జితేష్ (33) బాగా ఆడినా చివరికి సూపర్ ఓవర్‌లో వైడ్ బాల్ రూపంలో వచ్చిన అదృష్టం బంగ్లాదేశ్‌ను గెలిపించింది.

## 6,6,6,6,6,6 సిక్సర్ల సునామీ.. 12 బంతుల్లో 50 రన్స్.. విధ్వంసం సృష్టించిన బ్యాటర్లు





రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ జట్టు బ్యాటింగ్ చూసి క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. 18 ఓవర్లు ముగిసేసరికి బంగ్లాదేశ్ స్కోరు 160 మార్కును కూడా దాటదేమో అనిపించింది. కానీ చివరి రెండు ఓవర్లలో బంగ్లా బ్యాట్స్‌మెన్ చూపించిన మెరుపు దాడితో ఆ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ జట్టు బ్యాటింగ్ చూసి క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. 18 ఓవర్లు ముగిసేసరికి బంగ్లాదేశ్ స్కోరు 160 మార్కును కూడా దాటదేమో అనిపించింది. కానీ చివరి రెండు ఓవర్లలో బంగ్లా బ్యాట్స్‌మెన్ చూపించిన మెరుపు దాడితో ఆ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. కేవలం చివరి 12 బంతుల్లోనే 50 పరుగులు రాబట్టడంతో బంగ్లాదేశ్ %ూా% జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 194 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ అనూహ్య విధ్వంసానికి కారణం మెహరూబ్ హసన్ మెరుపు ఇన్నింగ్స్.సాధారణంగా టీ20 క్రికెట్‌లో 19వ ఓవర్ అత్యంత కీలకం. ఈ ఓవర్‌ను వేసిన భారత బౌలర్ నమన్ ధీర్ బంగ్లా బ్యాట్స్‌మెన్ మెహరూబ్ హసన్ చేతిలో దారుణంగా దెబ్బతిన్నాడు. ఈ ఓవర్‌ను మెహరూబ్ సిక్సర్‌తో ప్రారంభించాడు. ఆ తర్వాత మూడవ, నాల్గవ బంతుల్లో వరుసగా మరో రెండు సిక్సర్లు కొట్టాడు. ఐదో బంతిని ఫోర్ కొట్టిన మెహరూబ్, ఆఖరి బంతిని కూడా మళ్లీ సిక్సర్‌గా మలిచాడు. ఈ ఓవర్‌లో మొత్తం 28 పరుగులు వచ్చాయి. 19వ ఓవర్‌లో 28 పరుగులు వచ్చిన తర్వాత, చివరి ఓవర్‌లో కూడా బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్ ఏమాత్రం తగ్గలేదు. చివరి ఓవర్ బౌలింగ్ చేసిన వైశాఖ్ విజయ్ కుమార్ కూడా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఈ ఓవర్‌లో మొత్తం 22 పరుగులు వచ్చాయి. యాసిర్ అలీ రెండు ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టగా, చివరి బంతికి మెహరూబ్ హసన్ మళ్లీ సిక్సర్ కొట్టాడు. దీంతో 18 ఓవర్లలో 144 పరుగుల వద్ద ఉన్న బంగ్లాదేశ్ స్కోరు, చివరి రెండు ఓవర్లలో 50 పరుగులు రావడంతో 194 పరుగులకు చేరుకుంది. ఈ భారీ స్కోరు సాధించడంలో ఇద్దరు బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్లు ముఖ్యపాత్ర పోషించారు. ఓపెనర్ హబీబుర్ రెహమాన్ సోహన్ 46 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో అత్యధికంగా 65 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు స్థిరత్వం అందించాడు. చివరిలో బ్యాటింగ్‌కు వచ్చిన మెహరూబ్ హసన్ కేవలం 18 బంతుల్లోనే 6 సిక్సర్ల సాయంతో అజేయంగా 48 పరుగులు చేసి భారత బౌలర్లను చిత్తుచేశాడు. బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్ల ధాటికి భారత బౌలర్లు చాలా ఖరీదైన ప్రదర్శన ఇచ్చారు. నమన్ ధీర్ 2 ఓవర్లలో 33 పరుగులు (ఎకానమీ 16.50), వైశాఖ్ విజయ్ కుమార్ 4 ఓవర్లలో 51 పరుగులు, రమన్‌దీప్ సింగ్ 2 ఓవర్లలో 29 పరుగులు సమర్పించుకున్నారు. గుర్జప్నీత్ సింగ్ 2 వికెట్లు తీసినప్పటికీ, అతను కూడా 9.75 ఎకానమీతో 4 ఓవర్లలో 39 పరుగులు ఇచ్చాడు.6,6,6,6,6,6%ా%సిక్సర్ల సునామీ.. 12 బంతుల్లో 50 రన్స్.. విధ్వంసం సృష్టించిన బ్యాటర్లు రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ %ూా% జట్టు బ్యాటింగ్ చూసి క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. 18 ఓవర్లు ముగిసేసరికి బంగ్లాదేశ్ స్కోరు 160 మార్కును కూడా దాటదేమో అనిపించింది. కానీ చివరి రెండు ఓవర్లలో బంగ్లా బ్యాట్స్‌మెన్ చూపించిన మెరుపు దాడితో ఆ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ జట్టు బ్యాటింగ్ చూసి క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. 18 ఓవర్లు ముగిసేసరికి బంగ్లాదేశ్ స్కోరు 160 మార్కును కూడా దాటదేమో అనిపించింది. కానీ చివరి రెండు ఓవర్లలో బంగ్లా బ్యాట్స్‌మెన్ చూపించిన మెరుపు దాడితో ఆ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. కేవలం చివరి 12 బంతుల్లోనే 50 పరుగులు రాబట్టడంతో బంగ్లాదేశ్ %ూా% జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 194 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ అనూహ్య విధ్వంసానికి కారణం మెహరూబ్ హసన్ మెరుపు ఇన్నింగ్స్. సాధారణంగా టీ20 క్రికెట్‌లో 19వ ఓవర్ అత్యంత కీలకం. ఈ ఓవర్‌ను వేసిన భారత బౌలర్ నమన్ ధీర్ బంగ్లా బ్యాట్స్‌మెన్ మెహరూబ్ హసన్ చేతిలో దారుణంగా దెబ్బతిన్నాడు. ఈ ఓవర్‌ను మెహరూబ్ సిక్సర్‌తో ప్రారంభించాడు. ఆ తర్వాత మూడవ, నాల్గవ బంతుల్లో వరుసగా మరో రెండు సిక్సర్లు కొట్టాడు. ఐదో బంతిని ఫోర్ కొట్టిన మెహరూబ్, ఆఖరి బంతిని కూడా మళ్లీ సిక్సర్‌గా మలిచాడు. ఈ ఓవర్‌లో మొత్తం 28 పరుగులు వచ్చాయి. 19వ ఓవర్‌లో 28 పరుగులు వచ్చిన తర్వాత, చివరి ఓవర్‌లో కూడా బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్ ఏమాత్రం తగ్గలేదు. చివరి ఓవర్ బౌలింగ్ చేసిన వైశాఖ్ విజయ్ కుమార్ కూడా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఈ ఓవర్‌లో మొత్తం 22 పరుగులు వచ్చాయి. యాసిర్ అలీ రెండు ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టగా, చివరి బంతికి మెహరూబ్ హసన్ మళ్లీ సిక్సర్ కొట్టాడు. దీంతో 18 ఓవర్లలో 144 పరుగుల వద్ద ఉన్న బంగ్లాదేశ్ స్కోరు, చివరి రెండు ఓవర్లలో 50 పరుగులు రావడంతో 194 పరుగులకు చేరుకుంది. ఈ భారీ స్కోరు సాధించడంలో ఇద్దరు బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్లు ముఖ్యపాత్ర పోషించారు.

## కోల్‌కతా పిచ్ చెత్త.. గౌహతి పిచ్ నా ఫేవరెట్.. కెప్టెన్ పంత్ ఇంకా ఏం చెప్పాడంటే?

భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో రెండవ మ్యాచ్ రేపటి నుంచి గౌహతిలో ప్రారంభం కానుంది. మొదటి టెస్ట్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగింది. ఆ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 30 పరుగుల తేడాతో గెలిచింది. ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో గౌహతి పిచ్ కూడా స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో రెండవ మ్యాచ్ రేపటి నుంచి గౌహతిలో ప్రారంభం కానుంది. మొదటి టెస్ట్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగింది. ఆ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 30 పరుగుల తేడాతో గెలిచింది. ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో గౌహతి పిచ్ కూడా స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంపై భారత కెప్టెన్ రిషభ్ పంత్ ఒక పెద్ద స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈసారి పిచ్ మెరుగ్గా ఉంటుందని తాను ఆశిస్తున్నానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రెండవ టెస్ట్ మ్యాచ్ ప్రారంభానికి ముందు జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో రిషభ్ పంత్ మాట్లాడారు. “ఈ మైదానం (గౌహతి) నాకు చాలా ఇష్టం అని ముందుగా చెప్పాలనుకుంటున్నాను. నా వన్డే అరంగేట్రం ఇక్కడే జరిగింది. అంతేకాదు టెస్ట్ టీమ్‌కు కెప్టెన్‌గా నా అరంగేట్రం కూడా ఈ మైదానంలోనే మొదలవుతోంది. అందుకే ఈ స్థలం నాకు, అలాగే గౌహతి మొత్తానికి చాలా ప్రత్యేకం. ఎందుకంటే ఇక్కడ తొలిసారి టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది” అని పంత్ భావోద్వేగంగా చెప్పారు.పిచ్ గురించి మాట్లాడుతూ.. పంత్ సానుకూలత వ్యక్తం చేశారు. “పిచ్ విషయానికి వస్తే ఈసారి పిచ్ మెరుగ్గా ఉంటుందని



నేను అనుకుంటున్నాను. ముఖ్యంగా బ్యాటింగ్‌కు ఇది బాగా అనుకూలించే అవకాశం ఉంది. కొన్ని రోజుల తర్వాత పిచ్ టర్న్ అయ్యే అవకాశం ఉంది. కానీ నా ఉద్దేశంలో ఇది ఒక మంచి టెస్ట్ మ్యాచ్‌గా ఉంటుంది”